కాముని చెరువు సుందరీకరణ పనుల పరిశీలన



చెరువు సుందరీకరణ పనుల గురించి అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహా బేగం

అల్లాపూర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం సఫ్దర్ నగర్ ఈ-బ్లాక్‌లో హెచ్ఎండీఏ, ఇరిగేషన్ అధికారులతో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాముని చెరువు సుందరీకరణ పనుల్లో నాణ్యత లోపం లేకుండా చూడాలని అధికారులను కోరారు. కాముని చెరువు చుట్టూ బండ్ ఫార్మేషన్, సేఫ్టీ గ్రిల్స్, స్టోన్ ఫిటింగ్ తదితర పనులు జరుగుతున్నాయని, పనులన్నీ సజావుగా సాగితే కొద్ది రోజుల్లోనే కాముని చెరువు సర్వాంగసుందరంగా తయారవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ ఏఈ శివారెడ్డి, ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, స్థానిక బస్తీల నాయకులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు



ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి



అడ్మిన్ ఎస్సై లింగం

హైదర్‌నగర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): కల్తీ కల్లు మృతుల పోస్టుమార్టం సందర్భంగా కేపీహెచ్‌బీ పోలీస్ అధికారులు మానవత్వం చాటుకున్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ శ్రీరామ్‌నగర్‌కు చెందిన సీతారామ్(47) గాంధీ ఆస్పత్రికిలో బుధవారం మృతిచెందాడు. సీతారామ్ భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కేపీహెచ్‌బీ కాలనీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, అడ్మిన్ ఎస్సై లింగం పంచనామా నిమిత్తం గాంధీ ఆస్పత్రికి వెళ్లారు. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత సీతారామ్ మృతదేహాన్ని భార్య అరుణకు అప్పగించారు. అయితే సీతారామ్ మృతదేహాన్ని వారి స్వగ్రామం మహబూబ్‌నగర్ జిల్లా మదిగట్లకు తీసుకెళ్లేందుకు ఆమె వద్ద డబ్బులు లేవు. వారు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కేపీహెచ్‌బీ ఎస్సై లింగం అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి రూ.5వేలు ఫోన్‌పే ద్వారా చెల్లించారు. అక్కడే ఉన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి వారి పేదరికాన్ని గుర్తించి అంత్యక్రియల ఖర్చులకు రూ.6000 ఆర్థిక సాయం అందించి మృతదేహాన్ని స్వగ్రామానికి పంపారు. ఇన్‌స్పెక్టర్, ఎస్సైకు మృతుడి భార్య, పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి ఎమ్మెల్యే పర్యటన వివరాలు

కూకట్‌పల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి): బాలానగర్ ఎమ్మార్వో కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ. బేగంపేట రామలింగేశ్వరాలయం, అనంతరం జేఎన్‌టీయూలో వర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరస్వతి సాహిత్య ఉత్సవాల కార్యక్రమాలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరు కానున్నారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది.

బ్రమరాంభ దేవికి ప్రత్యేక పూజలు

చందానగర్, జూలై 10(చందానగర్): గురు పౌర్ణమి సందర్భంగా చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్‌లోని లక్ష్మీగణపతి ఆలయంలో బ్రమరాంభ దేవికి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అమ్మవారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చన, హోమం తదితర పూజల అనంతరం భక్తులు తీసుకువచ్చిన వివిధ రకాల కురగాయలతో అమ్మవారిని అలంకరించారు. మధాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రమణమూర్తి, కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకుడు మురళీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

చందానగర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): రెడీమిక్స్ లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కల్లూర్ గ్రామానికి చెందిన వెంకట రమణ(28) ర్యాపిడో బైక్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం తెల్లాపూర్ నుంచి లింగంపల్లికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా నల్లగండ్ల ఫ్లైఓవర్ సిగ్నల్ వద్ద ఆగి ఉన్న వెంకటరమణను వెనుక నుంచి వచ్చిన రెడీమిక్స్ లారీ ఢీకొంది. దీంతో వెంకటరమణకు తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోర్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

రాయదుర్గం, జూలై 10(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని పోచమ్మకుంటలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి వయస్సు సుమారు 30-40మధ్య ఉంటుందని, చనిపోయి రెండుమూడు రోజులు కావచ్చని తెలిపారు. జాకీబ్రాండ్ లోదుస్తులు మాత్రమే ధరించి ఉన్నాడని, ఎడమ చేతిలో నాన్న, కుడి చేతిపై డ్రాగన్ రకం పచ్చబొట్లు ఉన్నాయన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 10(ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ సెక్షన్ల పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కోసం శనివారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈలు విజయప్రకాష్, భీమలింగప్ప వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

కేపీహెచ్‌బీలో..

ట్రినిటీ చర్చి, భువన విజయం గ్రౌండ్, రవి హాస్పిటల్, రాంరెడ్డి మిల్క్ సెంటర్‌లో ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు.. హౌసింగ్‌బోర్డు ఫంక్షన్ హాల్, ఈడబ్ల్యూఎస్, ఎంఐజీ 600-935, టెంపుల్ బస్టాపులో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

బాలాజీనగర్‌లో..

బాలాజీనగర్, సాయిబాబా ఆలయం, రాందేవ్‌రావు హాస్పిటల్, ఓమ్ని హాస్పిటల్, ఆకార్ హాస్పిటల్, బిగ్ సి షోరూం ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు.. పీపుల్స్ హాస్పిటల్, వివేక్‌నగర్, ప్రతిభ డిగ్రీ కాలేజ్, కమ్యూనిటీ హాల్, న్యూ బాలాజీనగర్, వైఎస్ఆర్ విగ్రహం, హనుమాన్ టెంపుల్, యోగ్యతా అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 10(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 31, వంకాయ 28, బెండకాయ 55, పచ్చి మిర్చి 55, బజ్జి మిర్చి 55, కాకర 45, బీర 45, క్యాబేజీ 18, బీన్స్ 90, క్యారెట్ 41, గోబి పువ్వు 30, దొండకాయ 42, చిక్కుడు 75, గోరు చిక్కుడు 50, బీట్‌రూట్ 27, క్యాప్సికం 71, ఆలుగడ్డ 24, కీర 28, దోసకాయ 18, సొర 15, పొట్లకాయ 21, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 26, మామిడి 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 28, ముల్లంగి 6-8, చిలగడ దుంప 30, గుమ్మడి 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 6-8, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

విద్యుత్ సేవల కోసం మొబైల్ యాప్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 10(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సేవల కోసం టీజీఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్‌ను వినియోగదారులు డౌన్‌లోడ్ చేసుకోవాలని కూకట్‌పల్లి ఏడీఈ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. కూకట్‌పల్లి సెక్షన్ ఎఫ్‌వోసీ-8712 472717, ఏఈ- 8712472700, ఆల్విన్‌కాలనీ సెక్షన్ ఎఫ్‌వోసీ-8712472713, ఏఈ-8712472696, భాగ్యనగర్ సెక్షన్ ఎఫ్‌వోసీ-8712472715, ఏఈ-871247 2698, కూకట్‌పల్లి ఏడీఈ-8712472694, కూకట్‌పల్లి డీఈ-8712472652లో సంప్రదించవచ్చన్నారు. స్మార్ట్ ఫోన్లు ఉన్నవారు యాప్‌లో కూడా సేవల కోసం ఫిర్యాదు చేయవచ్చన్నారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.



బాలానగర్‌లోని సాయిబాబా ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-2లోని సాయిబాబా ఆలయంలో జరిగిన వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ తదితరులు



బాలాజీనగర్ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ సాధు ప్రతాప్‌రెడ్డి

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 10(ఆంధ్రజ్యోతి): గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా కేపీహెచ్‌బీ, బాలాజీనగర్‌లోని సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ పూజా కార్యక్రమాలకు హాజరయ్యారు. నిర్వాహకులు ఎల్.రాజా ఆధ్వర్యంలో అతిథులను సత్కరించి ప్రసాదాలు అందజేశారు. బాలాజీనగర్‌లో ఆలయ కమిటీ చైర్మన్ సాధు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాదులను సత్కరించారు. జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మూసాపేట వార్డు కార్యాలయంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం చేసిన కార్పొరేటర్ మహేందర్

కూకట్‌పల్లి పరిధిలో..

కూకట్‌పల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయాలు ఉదయం నుంచే భక్తులచే కిటకిటలాడాయి. కూకట్‌పల్లిలోని బలరామ్‌నగర్ సాయిబాబాదేవాలయం, బాలానగర్ సాయినాగేంద్ర ఆలయంతో పాటు పలు సాయిబాబా ఆలయాల్లో సాయినాధుని దర్శనం కోసం ఉదయం నుంచే క్యూలైన్లో బారులుతీరారు. ప్రత్యేక హరతులు, విశేష పూజలు, సాయి భజనలు, సాయి సంకీర్తనలతో దేవాలయాలు మారుమోగాయి.

బాలానగర్‌లోని సాయి నాగేంద్రాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్ సతీష్ అరోరాతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మూసాపేటలో..

కూకట్‌పల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి):. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పటికీ మరవొద్దని, వారిని పూజించాలని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా మూసాపేట వార్డు కార్యాలయంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఏ రంగంలోనైనా మనం నిలదొక్కుకునేందుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరూ మనకు గురువులతో సమానమన్నారు. గురువు లేనిదే గమ్యం లేదని మనకు సమాజంలో ఒక గుర్తింపు వచ్చిందంటే అది గురువుల గొప్పతనమేనన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు స్వామి, విజయభవాని, సద్గుణరెడ్డి, జానకి, శోభరాజన్, వాసవి, రాజేశ్వరి, బాలామణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాతుర్మాస్య దీక్ష ప్రారంభం

చందానగర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): విశ్వంలోనే భారత భూమి పవిత్రమైందని విశాఖ శారదా పీఠాధిపతి, జగద్గురు స్వరూపానందేంద్ర సరస్వతి అన్నారు. లోక కల్యాణార్థం ఆయన నాలుగు మాసాలు చేపట్టే చాతుర్మాస్య దీక్ష గురువారం విశాఖ శారదా పీఠపాలిత వెంకటేశ్వరస్వామి ఆలయ సముదాయంలో వైభవోపేతంగా ప్రారంభమైంది. సరస్వతి స్వామి ఉదయం నదీ జలాల తీర్థస్నానం ఆచరించిన అనంతరం దీక్ష ప్రారంభించారు. గణపతి హోమం అనంతరం గురుపౌర్ణమి సందర్భంగా నవపంచక గురుదేవతా పూజ(వ్యాస పూజ)ను నిర్వహించారు. విశాఖ శారదా పీఠం నుంచి తీసుకువచ్చిన రాజశ్యామల మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు.



పూజలు చేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి

భారత భూమి పవిత్రమైంది..

ఈ పవిత్ర భూమి జగత్‌కే కేంద్ర బిందువని, ప్రపంచ దేశాలకు ఈ భూమి దిక్సూచిగా నిలిచిందన్నారు. ఈ విషయాన్ని పురాతనంగా ఉన్న వేదాలు, పురాణలు, ఉపనిషత్తులు చెబుతున్నాయని, మహావిష్ణువు(శ్రీమన్నారాయణుడు) జగత్‌కు గురువు అని తెలిపారు. ఈశ్వరారాధన చేసేవారు శివుడే ఈ జగత్‌కు గురువు అన్ని చెబుతున్నారని, ఈశ్వరుడు దక్షిణ మూర్తిగా అవతరించి లోక కల్యాణం కోసం కృషి చేశారన్నారు. గత 30 సంవత్సరాల నుంచి చాతుర్మాస్య దీక్షను చేపట్టానని, ఈ ఏడాది 30వ చాతుర్మాస్య దీక్షను జూలై 10 తేదీ నుంచి సెప్టెంబర్ 7 వరకు చందానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, సభ్యులు, ప్రధాన అర్చకుడు సుదర్శనం సత్యసాయి తదితరులు అన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు వరం అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని వివిధ కాలనీలకు చెందిన ముగ్గురికి మంజూరైన రూ.6లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రిలో బిల్లులు కట్టలేని ఎంతోమందికి సీఎం సహాయనిధి ఆసారా ఇస్తుందన్నారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డెయిన్స్ కాలనీకి చెందిన చల్లా అవినాష్‌రెడ్డికి రూ.2.50లక్షలు, అదే కాలనీకి చెందిన చల్లా గీత జయరాణికి రూ.1.50లక్షలు, హైదర్‌నగర్ నిజాంపేటకు చెందిన శశిరేఖకు రూ.2లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, సురేందర్‌రెడ్డి, నాని తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

నాణ్యత, భద్రత ప్రమాణాలతోనే ఐఎస్ఓ సర్టిఫికెట్

- హైమ్ ఇంటర్నేషనల్ ఆడిటర్ శివయ్య

రాయదుర్గం, జూలై 10(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇడియా(ఎస్కి)లో గురువారం నిర్వహించిన సిబ్బంది సమావేశంలో హైమ్ ఇంటర్నేషనల్ ఆడిట్ సంస్థ ఆడిటర్ శివయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐఎస్ఓ అనేది ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ ప్రమాణ సంస్థ అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు, శిక్షణ సంస్థలు, పరిశ్రమలు ప్రజలకు అందించే సేవలు, ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో ఆడిట్ చేసి నిర్ధారించినప్పుడే ఐఎస్ఓ సర్టిఫికెట్ మంజూరవుతుందని చెప్పారు. ఒక సంస్థకు ఐఎస్ఓ సర్టిఫికెట్ ఇవ్వాలంటే అందులో నాణ్యత, భద్రత, పర్యావరణ పరిరక్షణ, శుభ్రత, సిబ్బంది క్రమశిక్షణ, పరిపాలన వ్యవస్థ, ఆరోగ్య సంరక్షణ మొదలైన అంశాలను పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఎస్కిలో మూడేళ్లుగా అన్ని ప్రమాణాల్లో అగ్రస్థానంలో నిలుస్తూ ఐఎస్ఓ గుర్తింపును నిరంతరం పొందుతున్నందుకు ఆడిటర్ శివయ్య, రేవతి, డైరెక్టర్ రామేశ్వర్‌రావు టీంను అభినందించారు. కార్యక్రమంలో ఎస్కి చీఫ్ లక్ష్మీకాంతరావు, డాక్టర్ పి.రాజారావు, మేనేజ్‌మెంట్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ జ్యోతి, డాక్టర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఆడిటర్ శివయ్య తదితరులు

కేవీఆర్ వ్యాలీలోని సమస్యలు పరిష్కరిస్తా

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హన్మంత్‌రెడ్డి

దుండిగల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట గ్రామ పరిధిలోని కేవీఆర్ వ్యాలీలో అండర్ గ్రౌండ్ సమస్య తీవ్రంగా ఉందని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు.స్పందించిన ఆయన సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలో సమస్యను పరిష్కరింపజేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని కాలనీల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని హన్మంత్‌రెడ్డి సూచించారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

పేట్‌బషీరాబాద్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...దూలపల్లి గ్రామానికి చెందిన కేవీఎస్ రాజు ఈ నెల 9న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. భార్య లక్ష్మి స్థానికంగా గాలించడంతో పాటు బంధు,మిత్రులను వాకబు చేసినా ఆచూకీ తెలియరాలేదు. దీంతో ఆమె పేట్‌బషీరాబాద్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన పీయూష్ కుమార్ జీ (38) అనే వ్యక్తి గుండ్లపోచంపల్లి ప్రాంతంలో గంజాయి అమ్ముతున్నట్టు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. పోలీసులు వెళ్లి అతడిని అదుపులోకి తీసుకొని ఒక కేజీ 100 గ్రాముల గంజాయిని, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

పేకాట స్థావరంపై దాడి.. 8 మంది అరెస్టు

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.10 వేలు స్వాధీనం చేసుకున్నారు. పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొంపల్లిలోని నార్త్ ఎల్బీఎల్ కాలనీలోని ఓ గదిలో 8 మంది పేకాటాడుతున్నట్టు పోలీసుకు సమాచారం అందింది. పోలీసులు దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 10 వేల రూపాయల నగదు, 8 సెల్‌ఫోన్లు, 5 ప్లేయింగ్ కార్డుల సెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొబ్బరి చెట్టును నరికేశారు!

- విద్యుత్ అధికారులపై బాధితుడి ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పోలీసులు



నరికి వేసిన కొబ్బరిచెట్టు

జీడిమెట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఇంటి ఆవరణలో పెంచుకున్న కొబ్బరి చెట్టును కక్షపూరితంగా నరికి వేసిన విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మహదేవపురానికి చెందిన ఓ వ్యక్తి జగద్గిరి గుట్ట పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశాడు. గాజుల రామారం ప్రాంతంలోని మహదేవపురానికి చెందిన దుగ్యాల ప్రసాద్‌బాబు(41) గురుపౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు కుటుంబసభ్యులతో కలిసి సాయిబాబా గుడికి వెళ్లాడు. మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి వచ్చేసరికి ఇంటి ఆవరణలో ఏడేళ్లుగా పెంచుకుంటున్న కొబ్బరి చెట్టును విద్యుత్‌వైర్లకు అడ్డుగా ఉందని నరికివేశారు. గతంలో తాను ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని భవనలకు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేస్తున్నారని నిలదీశానని, దీంతో నాపై కక్షగట్టిన విద్యుత్ అధికారులు, కాంట్రాక్టర్ తన కొబ్బరిచెట్టును నరికి వేయించారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులను కోరాడు. జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గురువులను సన్మానిస్తున్న రవికుమార్‌యాదవ్

గురువులకు సన్మానం

గచ్చిబౌలి, జూలై 10(ఆంధ్రజ్యోతి): గురు పౌర్ణమి సందర్భంగా ఎస్ఎస్‌డీ గ్రామర్ స్కూల్ ప్రాంగణంలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన హఫీజ్‌పేట, హుడాకాలనీల్లోని లక్ష్మీగణపతి ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవద్గీత పారాయణం, ఆషాఢమాస గోరింటాకు సంబరాల్లో భాగంగా గురువులను సన్మానించారు. రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. మనకు చిన్నతనంలో అన్నీ నేర్పే గురువులుగా తల్లిదండ్రులు, తర్వాత చదువు, విజ్ఞానాన్ని అందించేది ఉపాధ్యాయులు అన్నారు.

ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



7వ డివిజన్‌లో కంపోస్ట్ ఎరువు తయారీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, సిబ్బంది

నిజాంపేట, జూలై 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైజింగ్ 2047 వంద రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటి, ఏడవ డివిజన్లలో మున్సిపల్ సిబ్బంది పలు అవగాహన కార్యాక్రమాలు నిర్వహించారు. ఒకటో డివిజనల్ ప్లాస్టిక్ నిషేధంపె ప్రజలకు అవగాహన కల్పించారు. పలు దుకాణాల వద్ద ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వారికి జరిమానాలు విధించారు, అదే విధంగా హోటళ్లలో పరిశుభ్రత, ఫుడ్ ఇన్‌ఫెక్షన్‌పై అవగాహన కల్పించారు. 7వ డివిజన్ శ్రీనివాసనగర్ కాలనీ పార్కులో శుభ్రతతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కంపోస్ట్ ఎరువు తయారీ, తడి, పొడి చెత్తపై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, సిబ్బం ది, వార్డు అధికారులు, స్వయం సహాయక బృందాల సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు



పేట్‌బషీరాబాద్, జూలై 10(ఆంధ్రజ్యోతి): విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలు తొలిగించే పనుల కారణంగా కొంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కింది ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విజయ శాంతి విల్లాస్, ఎన్‌సీఎల్ నోబుల్ ఎన్‌క్లేవ్ సువిల్లా సుకేతన్ విల్లాస్, సినీప్లానెట్, కేవీఆర్ గార్డెన్ రోడ్డు, శివారెడ్డి, మల్లికార్జున్ గోదామ్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. అలాగే, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు రుద్ర అపార్టుమెంట్స్, హోటల్, మోడీ-1,2 అపార్టుమెంట్స్, ఎంఎల్ఏ మల్లారెడ్డి ఇల్లు, శివ శివాని స్కూల్స్, కాలేజీలు, ప్రజై, ఎన్ సాయి అపార్టుమెంట్స్‌లో విద్యుత్ ఉండదన్నారు.

పేట్‌బషీరాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలో..

విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా పేట్‌బషీరాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలోని హైటెన్షన్ రోడ్డు ప్రాంతం, ఎస్వీజీ గ్రాండ్, అంగడిపేట, శ్రీని ఎవెన్యూ గేట్ నెం. 1,2,3 బాబాయ్‌హోటల్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ జ్ఞానేశ్వర్ తెలిపారు. ఊడ్స్ కాలనీ, వాసవి మెడోస్ విల్లాస్, ఏఎస్ఆర్ లైఫ్‌స్పేస్, సయ్యద్‌నగర్, యాదిరెడ్డి బండల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ ఉండదన్నారు.

గాజులరామారం సబ్‌స్టేషన్ పరిధిలో ..

గాజులరామారం : గాజులరామారం విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని గాజులరామారం గ్రామం, శివసాయిహిల్స్, దేవేందర్‌నగర్, ఎంఆర్‌ఓ ఆఫీసు లేన్, బతుకమ్మబండ, ఓక్షితాహిల్స్, నర్సింహబస్తీ, పోచమ్మ బస్తీ, జేఎన్ఎన్ ఆర్‌యూ, కేఎస్ ఫంక్షన్‌హాల్ రోడ్డు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంట్ సరఫరా ఉండ దని ఏఈ చైతన్య భార్గవ్ తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి 6 గంటల వరకు కైసర్‌నగర్, లాల్‌సాహెబ్‌గూడ, సాబేర్‌నగర్, వీనస్ రాక్‌హిల్స్, కట్టమైసమ్మబస్తీ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిసరాల్లో విద్యుత్ ఉండదని ఏఈ పేర్కొన్నారు.

కొబ్బరి చెట్టును నరికేశారు!

● విద్యుత్ అధికారులపై బాధితుడి ఫిర్యాదు

● కేసు నమోదు చేసిన పోలీసులు

జీడిమెట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఇంటి ఆవరణలో పెంచుకున్న కొబ్బరి చెట్టును కక్షపూరితంగా నరికి వేసిన విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మహదేవపురానికి చెందిన ఓ వ్యక్తి జగద్గిరిగుట్ట పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశాడు. గాజుల రామారం ప్రాంతంలోని మహదేవపురానికి చెందిన దుగ్యాల ప్రసాద్‌బాబు(41) గురుపౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు కుటుంబసభ్యులతో కలిసి సాయిబాబా గుడికి వెళ్లాడు. మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి వచ్చేసరికి ఇంటి ఆవరణలో ఏడేళ్లుగా పెంచుకుంటున్న కొబ్బరి చెట్టును విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉందని నరికివేశారు. గతంలో తాను ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని భవనాలకు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయడంపై నిలదీశానని, దీంతో నాపై కక్ష గట్టిన విద్యుత్ అధికారులు, కాంట్రాక్టర్ తన కొబ్బరిచెట్టును నరికి వేయించారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులను కోరాడు. జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నరికి వేసిన కొబ్బరిచెట్టు

మానవత్వం చాటుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు

హైదర్‌నగర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): కల్తీ కల్లు మృతుల పోస్టుమార్టం సందర్భంగా కేపీహెచ్‌బీ పోలీస్ అధికారులు మానవత్వం చాటుకున్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ శ్రీరామ్‌నగర్‌కు చెందిన సీతారామ్(47) గాంధీ ఆస్పత్రికిలో బుధవారం మృతి చెందాడు. సీతారామ్ భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కేపీహెచ్‌బీ కాలనీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, అడ్మిన్ ఎస్సై లింగం పంచనామా నిమిత్తం గాంధీ ఆస్పత్రికి వెళ్లారు. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత సీతారామ్ మృతదేహాన్ని భార్య అరుణకు అప్పగించారు. అయితే సీతారామ్ మృతదేహాన్ని వారి స్వగ్రామం మహబూబ్‌నగర్ జిల్లా మదిగట్లకు తీసుకెళ్లేందుకు ఆమె వద్ద డబ్బులు లేవు. వారు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కేపీహెచ్‌బీ ఎస్సై లింగం అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి రూ.5వేలు ఫోన్‌పే ద్వారా చెల్లించారు. అక్కడే ఉన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి వారి పేదరికాన్ని గుర్తించి అంత్యక్రియల ఖర్చులకు రూ.6000 ఆర్థిక సాయం అందించి మృతదేహాన్ని స్వగ్రామానికి పంపారు. ఇన్‌స్పెక్టర్, ఎస్సైకు మృతుడి భార్య, పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు.



ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి



అడ్మిన్ ఎస్సై లింగం



బ్లాక్ ఫిల్మ్ అద్దాలతో వెళ్తున్న కారు

నిషేధం ఉన్నా.. బేఖాతర్!

● యథేచ్ఛగా కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్

కుత్బుల్లాపూర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కార్లు, వ్యాన్లు వంటి వాహనాల్లో అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు జరగకుండా ఉండేందుకు వాటి అద్దాలకు బ్లాక్ ఫిల్మ్‌లు వినియోగించడంపై ప్రభుత్వం నిషేధం విధించింది. అయితే, ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతర్ చేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల కొన్ని కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్‌లు ఉపయోగిస్తున్నారు. ప్రధానంగా తార్ కార్లకు పూర్తిగా బ్లాక్ ఫిల్మ్ వాడుతున్నారు. పోలీసులకు, ఆర్టీఏ అధికారులకు ఈ విషయం తెలిసి కూడా పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ఎన్‌సీఎల్ నార్త్ సాయిబాబా ఆలయంలో స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



మహదేవపురం సాయిబాబా ఆలయంలో పోటెత్తిన భక్తులు

ఘనంగా గురుపౌర్ణమి

● భక్తులతో బాబా ఆలయాలు కిటకిట ● సాయినాథుడికి ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గురువారం గురుపౌర్ణమిని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని సాయిబాబా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడా హారతి, బాబాకు అభిషేకం, సాయిబాబా గణపతి లక్ష్మీ హోమం, సాయివ్రతం, మధ్యాహ్నం హారతి, అన్నదానం, కోలాటం, పల్లకి సేవ, ధూప హారతి, పుష్పార్చన, శేషహారతి తదితరాలను నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.



దూలపల్లి రామాలయంలోని సాయిబాబా ఆలయంలో..



బాచుపల్లి కేఆర్‌సీఆర్ కాలనీలోని సాయిబాబా ఆలయం పూజలో పాల్గొన్న కొలన్ హన్మంత్‌రెడ్డి



బాల్‌రెడ్డినగర్‌లోని బాబా ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



నిజాంపేట రాజీవ్‌గృహకల్పలోని బాబా గుడిలో పూజలు చేస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



వెన్నెలగడ్డ సాయిబాబా గుడిలో పూజలు చేస్తున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి, సంజీవరెడ్డి తదితరులు



హనుమాన్ ఆలయంలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏసీపీ నరేష్‌రెడ్డి

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

పేట్‌బషీరాబాద్, జూలై 10(ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ నివాసం, వ్యాపార వాణిజ్య సముదాయాల్లో కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి కోరారు. డివిజన్‌లోని రంగారెడ్డి నగర్‌లోని హనుమాన్ ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను ఆయన బాలానగర్ సీఐ నర్సింహరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరాలను కచ్చితత్వంతో నిర్ధారించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలు నేరాలు నియంత్రణలో పోలీసులకు సహకారం అందించాలన్నారు. బోనాల పండుగతో పాటు వినాయక చవితి, నవరాత్రి పండుగలను ఘనంగా నిర్వహించుకునే విషయంలో పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సరళ, ఆలయ కమిటీ చైర్మన్ బాలరాజు, అధ్యక్షుడు మామిడాల రవీందర్‌రెడ్డి, కార్యనిర్వాహకుడు ఉమేందర్, సంతోష్‌కుమార్, ఎం.శ్రీనివాస్, వేణు, దేవేందర్, శ్రీశైలం, సందీప్, రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భూకబ్జాలు, దౌర్జన్యాలకు పాల్పడితే పీడీ యాక్ట్

● రౌడీషీటర్లకు ఏసీపీ నరేష్‌రెడ్డి హెచ్చరిక

జీడిమెట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): భూకబ్జాలు, దౌర్జన్యాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే రౌడీషీటర్‌లపై పీడీయాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామని బాలానగర్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి హెచ్చరించారు. జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీట్ నమోదై ఉన్న 15 మందిని గురువారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి జాగ్రత్తగా ఉండాలని మందలించారు. గాజులరామారం, దేవేందర్‌నగర్, కైసర్‌నగర్ ప్రాంతాల్లో భూకబ్జాలకు పాల్పడుతున్న నర్సింహ, అతని సోదరుడు శ్రీనివాస్‌తో పాటు మురళి, అబిద్‌లను పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. నర్సింహ, శ్రీనివాస్‌లు స్థానికంగా భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వీరిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా ఎల్లమ్మబండ, జగద్గిరిగుట్ట ప్రాంతాల్లో రౌడీషీటర్ల ఆగడాలు ఎక్కువ య్యాయని ఫిర్యాదులు అందుతున్నాయని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ నరేష్‌రెడ్డి అన్నారు.



పూజల్లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులుండాలి: ఈటల

జీడిమెట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. గురుపౌర్ణమి సందర్భంగా జగద్గిరిగుట్ట కొండపై ఉన్న మనికేశ్వరిమాత ఆలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో జేకే శేఖర్‌యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, ప్రధాన అర్చకులు మల్లికార్జున్, ఎలక్షన్‌రెడ్డి, విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

కేవీఆర్ వ్యాలీలోని సమస్యలు పరిష్కరిస్తా

● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హన్మంత్‌రెడ్డి

దుండిగల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట గ్రామ పరిధిలోని కేవీఆర్ వ్యాలీలో అండర్ గ్రౌండ్ సమస్య తీవ్రంగా ఉందని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు.స్పందించిన ఆయన సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలో సమస్యను పరిష్కరింపజేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, పద్మారావు, లక్ష్మారెడ్డి, రాజేష్, రేవంత్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, హరివర్ధన్‌రావు, సుజిత్, పవన్ తదితరు పాల్గొన్నారు.



గురుపౌర్ణమి సందర్భంగా షాపూర్‌నగర్‌లోని నెహ్రూనగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి, కుత్బుల్లాపూర్ మండల ఎంఈఓ జెమినికుమారిలను శాలువాతో సత్కరిస్తున్న సామాజిక వేత్త కొలన్ రవీందర్ ముదిరాజ్, అబ్దుల్‌కలామ్ శాఖ అధ్యక్షుడు ఈసీహెచ్ చారి.
నిజాంపేట, జూలై 10(ఆంధ్రజ్యోతి)

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

పేట్‌బషీరాబాద్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...దూలపల్లి గ్రామానికి చెందిన కేవీఎస్ రాజు ఈ నెల 9న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. భార్య లక్ష్మి స్థానికంగా గాలించడంతో పాటు బంధు,మిత్రులను వాకబు చేసినా ఆచూకీ తెలియరాలేదు. దీంతో ఆమె పేట్‌బషీరాబాద్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట స్థావరంపై దాడి: 8 మంది అరెస్టు

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.10 వేలు స్వాధీనం చేసుకున్నారు. పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొంపల్లిలోని నార్త్ ఎల్సీఎల్ కాలనీలోని ఓ గదిలో 8 మంది పేకాటాడుతున్నట్టు పోలీసుకు సమాచారం అందింది. పోలీసులు దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 10 వేల రూపాయల నగదు, 8 సెల్‌ఫోన్లు, 5 ప్లేయింగ్ కార్డుల సెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన పీయూష్ కుమార్‌జీ (38) అనే వ్యక్తి గుండ్లపోచంపల్లి ప్రాంతంలో గంజాయి అమ్ముతున్నట్టు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. పోలీసులు వెళ్లి అతడిని అదుపులోకి తీసుకొని ఒక కేజీ 100 గ్రాముల గంజాయిని, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

నిజాంపేట, జూలై 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైజింగ్ 2047 వంద రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటి, ఏడవ డివిజన్లలో మున్సిపల్ సిబ్బంది పలు అవగాహన కార్యాక్రమాలు నిర్వహించారు. ఒకటో డివిజనల్ ప్లాస్టిక్ నిషేధంపె ప్రజలకు అవగాహన కల్పించారు. పలు దుకాణాల వద్ద ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వారికి జరిమానాలు విధించారు, అదే విధంగా హోటళ్లలో పరిశుభ్రత, ఫుడ్ ఇన్‌స్పెక్షన్‌పై అవగాహన కల్పించారు. 7వ డివిజన్ శ్రీనివాసనగర్ కాలనీ పార్కులో శుభ్రతతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కంపోస్ట్ ఎరువు తయారీ, తడి, పొడి చెత్తపై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, వార్డు అధికారులు, స్వయం సహాయక బృందాల సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



7వ డివిజన్‌లో కంపోస్ట్ ఎరువు తయారీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, సిబ్బంది

రోడ్డును ముంచెత్తిన మురుగు

● మ్యాన్‌హోల్ నుంచి భారీగా లీకేజీ

● 2 గంటల పాటు రాకపోకలకు అంతరాయం



మ్యాన్‌హోల్ నుంచి లీకవుతున్న మురుగునీరు

కుత్బుల్లాపూర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మురుగునీరు రోడ్డుపై ఏరులా పారడంతో రాకపోకలకు జనం ఇబ్బంది పడ్డారు. డ్రైనేజీ పైప్‌లైన్‌లో వ్యర్థాలు పేరుకుపోవడంతోనే మ్యాన్‌హోల్ నుంచి ఇలా పెద్ద ఎత్తున మురుగునీరు బయటకు వచ్చి ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి శ్రీనివాస్‌న గర్‌లోని ఏటీఎంల వద్ద గురువారం ఉదయం భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు బయటకు రావడం మొదలైంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి తాగునీటి పైప్‌లైన్ పగిలితే ఏ స్థాయిలో నీరు బయటకు వస్తుందో అలా మురుగునీరంతా రోడ్డుపై పారుతూ గణేష్ మెడికల్ షాపు ఎదురుగా గల వరద నీటి కాలువలోకి వెళ్లింది. సుమారు 2 గంటల పాటు అర పీటు లోతులో మురుగునీరు రోడ్డుపై పారడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గతంలో ఎప్పుడు ఇక్కడ డ్రైనేజీ నీరు లీక్ కాలేదని, డ్రైనేజీ పైప్‌లైన్ వ్యర్థాలతో పూడికపోవడంతోనే ఇలా జరిగి ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా తగిన మరమ్మతులు చేయాలని అధికారులను శ్రీనివాస్‌నగర్ వాసులు కోరుతున్నారు.



రోడ్డుపై పారుతున్న మురుగునీరు

బ్రమరాంభ దేవికి ప్రత్యేక పూజలు

చందానగర్, జూలై 10(చందానగర్): గురు పౌర్ణమి సందర్భంగా చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్‌లోని లక్ష్మీగణపతి ఆలయంలో బ్రమరాంభ దేవికి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అమ్మవారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చన, హోమం తదితర పూజల అనంతరం భక్తులు తీసుకువచ్చిన వివిధ రకాల కురగాయలతో అమ్మవారిని అలంకరించారు. మధాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రమణమూర్తి, కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకుడు మురళీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



గురువులను సన్మానిస్తున్న రవికుమార్‌యాదవ్

గురువులకు సన్మానం

గచ్చిబౌలి, జూలై 10(ఆంధ్రజ్యోతి): గురు పౌర్ణమి సందర్భంగా ఎస్ఎస్‌డీ గ్రామర్ స్కూల్ ప్రాంగణంలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన హఫీజ్‌పేట, హుడాకాలనీల్లోని లక్ష్మీగణపతి ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవద్గీత పారాయణం, ఆషాఢమాస గోరింటాకు సంబరాల్లో భాగంగా గురువులను సన్మానించారు. రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. మనకు చిన్నతనంలో అన్నీ నేర్పే గురువులుగా తల్లిదండ్రులు, తర్వాత చదువు, విజ్ఞానాన్ని అందించేది ఉపాధ్యాయులు అన్నారు. కార్యక్రమంలో నాయకులు అనూష మహేష్‌యాదవ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): గోకరాజు రంగారాజు, ప్రశాంత్‌నగర్, మయూరినగర్, హైదర్‌నగర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రవిచంద్ర తెలిపారు. గోకరాజు రంగారాజు కళాశాల, ఆర్ఎల్ సిటీ, విజ్ఞాన్ కాలేజీ, వెంకట్‌రాయ్‌నగర్, బాలాజీ ఎన్‌క్లేవ్, సిరి ఎన్‌క్లేవ్, ఇందిరమ్మ ఫేజ్-1,2, ఆర్ఎల్ సిటీ రోడ్డు, ఎస్‌బీఐ రోడ్డు, మయూరినగర్, ఓల్డ్ ఏజ్ హోం, హైదర్‌నగర్ విలేజ్, నిజాంపేట్ మెయిన్ రోడ్డు, బృందావన్ కాలనీ, సద్గురు అపార్ట్‌మెంట్, కౌలన్ శ్రీనివాస్‌రెడ్డి ఏరియా, హైదర్‌నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఆడిటర్ శివయ్య తదితరులు

నాణ్యత, భద్రత ప్రమాణాలతోనే ఐఎస్ఓ సర్టిఫికెట్

- హైమ్ ఇంటర్నేషనల్ ఆడిటర్ శివయ్య

రాయదుర్గం, జూలై 10(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కి)లో గురువారం నిర్వహించిన సిబ్బంది సమావేశంలో హైమ్ ఇంటర్నేషనల్ ఆడిట్ సంస్థ ఆడిటర్ శివయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐఎస్ఓ అనేది ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ ప్రమాణ సంస్థ అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, శిక్షణ సంస్థలు, పరిశ్రమలు ప్రజలకు అందించే సేవలు, ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో ఆడిట్ చేసి నిర్ధారించినప్పుడే ఐఎస్ఓ సర్టిఫికెట్ మంజూరవుతుందని చెప్పారు. ఒక సంస్థకు ఐఎస్ఓ సర్టిఫికెట్ ఇవ్వాలంటే అందులో నాణ్యత, భద్రత, పర్యావరణ పరిరక్షణ, శుభ్రత, సిబ్బంది క్రమశిక్షణ, పరిపాలన వ్యవస్థ, ఆరోగ్య సంరక్షణ మొదలైన అంశాలను పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఎస్కిలో మూడేళ్లుగా అన్ని ప్రమాణాల్లో అగ్రస్థానంలో నిలుస్తూ ఐఎస్ఓ గుర్తింపును నిరంతరం పొందుతున్నందుకు ఆడిటర్ శివయ్య, రేవతి, డైరెక్టర్ రామేశ్వర్‌రావు టీంను అభినందించారు. కార్యక్రమంలో ఎస్కి చీఫ్ లక్ష్మీకాంతరావు, డాక్టర్ పి.రాజారావు, మేనేజ్‌మెంట్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ జ్యోతి, డాక్టర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

రాయదుర్గం, జూలై 10(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని పోచమ్మకుంటలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి వయస్సు సుమారు 30-40మధ్య ఉంటుందని, చనిపోయి రెండుమూడు రోజులు కావచ్చని తెలిపారు. జాకీబ్రాండ్ లోదుస్తులు మాత్రమే ధరించి ఉన్నాడని, ఎడమ చేతిలో నాన్న, కుడి చేతిపై డ్రాగన్ రకం పచ్చబొట్లు ఉన్నాయన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



భాగ్యనగర్‌లోని సాయిబాబా ఆలయంలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



ఆల్విన్‌కాలనీ డివిజన్ దత్తాత్రేయకాలనీలో వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్



సాయిబాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

రాయదుర్గం, జూలై 10(ఆంధ్రజ్యోతి): గురు పౌర్ణమిని పురస్కరించుకుని గురువారం గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 5.30 గంటలకు స్వామివారికి కాగడహారతి, 7 గంటలకు గణపతి, దత్తాత్రేయ స్వామి, సాయిబాబాకు పంచామృతాభిషేకం, 8గంటలకు సాయి అష్టోత్తరాలు, విష్ణుసహస్రనామం, లక్ష్మీ అష్టోత్తర పఠనం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో..

హైదర్‌నగర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): గురు పౌర్ణమి సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు బారులుతీరారు. దత్తాత్రేయ కాలనీలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత దత్తాత్రేయకాలనీ, ఎన్‌టీఆర్‌నగర్, ఛత్రపతి శివాజీనగర్‌లోని సాయిబాబా ఆలయాల్లో పూజలు చేశారు.

హైదర్‌నగర్ డివిజన్‌లో..

హైదర్‌నగర్ డివిజన్ భాగ్యనగర్‌లోని సాయిబాబా ఆలయంలో జరిగిన గురుపూర్ణిమ వేడుకల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

చందానగర్, మియాపూర్ డివిజన్లలో..

మియాపూర్/చందానగర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): గురు పౌర్ణమి సందర్భంగా చందానగర్, మియాపూర్ డివిజన్‌లలో సాయిబాబా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు తరలివచ్చి క్యూలో నిల్చొన్నారు. సాయి నామస్మరణతో ఆలయాల ప్రాంగణాలు మార్మోగాయి. చందానగర్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ సాయిబాబా, హుడా కాలనీ ఫేజ్-1,2 సాయిబాబా ఆలయాల్లో, మియాపూర్ జనప్రియ నగర్‌లోని సాయిబాబా ఆలయం, మదీనగూడ రామకృష్ణనగర్‌లోని సాయిబాబా ఆలయం, రాజీవ్ గృహకల్ప సాయి ఆలయాల్లో పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం, సాయిబాబా జీవిత చరిత్ర పారాయణం నిర్వహించారు. మియాపూర్, మదీనగూడ, రామకృష్ణనగర్ ఆలయాల్లో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు చేశారు.



హుడాకాలనీ సాయిబాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్

ధర్మపురి క్షేత్రంలో..

గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా మియాపూర్‌లోని ధర్మపురి క్షేత్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్షేత్రం నిర్వాహకురాలు, ఆధ్యాత్మిక ప్రవచనకర్త సత్యవాణి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విశేష పూజలు, సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు జరిగాయి. వేదపండితులు వేదపఠనం నిర్వహించి గురువులను సన్మానించి ఆశీర్వదించారు. గురువుల విశిష్టత, గొప్పదనం తెలియజేస్తూ పలువురు సందేశాలిచ్చారు.



భక్తులకు సందేశమిస్తున్న ఆధ్యాత్మిక గురువు సత్యవాణి



అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి

సీఎం సహాయనిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు వరం అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని వివిధ కాలనీలకు చెందిన ముగ్గురికి మంజూరైన రూ.6లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రిలో బిల్లులు కట్టలేని ఎంతోమందికి సీఎం సహాయనిధి ఆసరా ఇస్తుందన్నారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డెయిన్స్ కాలనీకి చెందిన చల్లా అవినాష్‌రెడ్డికి రూ.2.50లక్షలు, అదేకాలనీకి చెందిన చల్లా గీత జయరాణికి రూ.1.50లక్షలు, హైదర్‌నగర్ నిజాంపేటకు చెందిన శశిరేఖకు రూ.2లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, సురేందర్‌రెడ్డి, నాని పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఘనంగా చాతుర్మాస్య దీక్ష ప్రారంభం

చందానగర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): విశ్వంలోనే భారత భూమి పవిత్రమైందని విశాఖ శారదా పీఠాధిపతి, జగద్గురు స్వరూపానందేంద్ర సరస్వతి అన్నారు. లోక కల్యాణార్థం ఆయన నాలుగు మాసాలు చేపట్టే చాతుర్మాస్య దీక్ష గురువారం విశాఖ శారదా పీఠపాలిత వెంకటేశ్వరస్వామి ఆలయ సముదాయంలో వైభవోపేతంగా ప్రారంభమైంది. సరస్వతి స్వామి ఉదయం నదీ జలాల తీర్థ స్నానం ఆచరించిన అనంతరం దీక్ష ప్రారంభించారు. గణపతి హోమం అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా నవపంచక గురుదేవతా పూజ(వ్యాస పూజ)ను నిర్వహించారు. విశాఖ శారదా పీఠం నుంచి తీసుకువచ్చిన రాజశ్యామల మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు.

భారత భూమి పవిత్రమైంది..

ఈ పవిత్ర భూమి జగత్‌కే కేంద్ర బిందువని, ప్రపంచ దేశాలకు ఈ భూమి దిక్సూచిగా నిలిచిందన్నారు. ఈ విషయాన్ని పురాతనంగా ఉన్న వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు చెబుతున్నాయని, మహావిష్ణువు(శ్రీమన్నారాయణుడు) జగత్‌కు గురువు అని తెలిపారు. ఈశ్వరారాధన చేసేవారు శివుడే ఈ జగత్‌కు గురువు అన్ని చెబుతున్నారని, ఈశ్వరుడు దక్షిణ మూర్తిగా అవతరించి లోక కల్యాణం కోసం కృషి చేశారన్నారు. గత 30 సంవత్సరాల నుంచి చాతుర్మాస్య దీక్షను చేపట్టానని, ఈ ఏడాది 30వ చాతుర్మాస్య దీక్షను జూలై 10 తేదీ నుంచి సెప్టెంబర్ 7 వరకు చందానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, సభ్యులు, ప్రధాన అర్చకుడు సుదర్శనం సత్యసాయి తదితరులు అన్నారు.



పూజలు చేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి

రెడీమిక్స్ కాంక్రీట్ వాహనం ఢీకొని యువకుడి మృతి

చందానగర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): జీవితంపై ఎన్నో ఆశలతో నగరానికి ఉపాధి నిమిత్తం వచ్చిన యువకుడిని రెడీమిక్స్ కాంక్రీట్ వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన యువకుడిని ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. గురువారం చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లగండ్ల ఫ్లైఓవర్‌పై సిగ్నల్ వద్ద ఆగి ఉన్న వెంకటరమణ బైక్‌ను లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కల్లూర్ గ్రామానికి చెందిన వెంకటరమణ(28) నగరానికి ఉపాధి నిమిత్తం వచ్చి నల్లగండ్లలోని ఓ హాస్టల్‌లో ఉంటూ ర్యాపిడో బైక్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం తెల్లాపూర్ నుంచి లింగంపల్లికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. నల్లగండ్ల ఫ్లైవంతెన సిగ్నల్ వద్ద ఆగి ఉన్న వెంకటరమణను వెనుక నుంచి వచ్చిన రెడీమిక్స్ లారీ ఢీకొంది. దీంతో వెంకటరమణకు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. వెంకటరమణకు పెళ్లి కాలేదని, నగరంలో ఒక్కడే నివాసం ఉంటుండగా, తల్లిదండ్రులు ఖమ్మం జిల్లాలోని కల్లూరులోనే నివాసం ఉంటున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

పేట్‌బషీరాబాద్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...దూలపల్లి గ్రామానికి చెందిన కేవీఎస్ రాజు ఈ నెల 9న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. భార్య లక్ష్మి స్థానికంగా గాలించడంతో పాటు బంధు,మిత్రులను వాకబు చేసినా ఆచూకీ తెలియరాలేదు. దీంతో ఆమె పేట్‌బషీరాబాద్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట స్థావరంపై దాడి.. 8 మంది అరెస్ట్

పేట్‌బషీరాబాద్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.10 వేలు స్వాధీనం చేసుకున్నారు. పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొంపల్లిలోని నార్త్ ఎల్‌సీఎల్ కాలనీలోని ఓ గదిలో 8 మంది పేకాటాడుతున్నట్లు పోలీసుకు సమాచారం అందింది. పోలీసులు దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 10 వేల రూపాయల నగదు, 8 సెల్‌ఫోన్లు, 5 ప్లేయింగ్ కార్డుల సెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

- అంతర్గత నాలాల్లో పూడిక తీయని అధికారులు
- ముంపు సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

గచ్చిబౌలి, జూలై 10(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వర్షం పడితే ప్రధాన, అంతర్గత రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. చిన్నాపాటి వర్షం కురిసినా ఇదే పరిస్థితి ఉంటుంది. అయితే ఇందుకు ప్రధాన కారణం అసంపూర్తి పనులేనని ప్రజలు చెబుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సైతం దీనికి కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీ అధికారులు మే, జూన్ నెలల్లోనే నాలాల్లో పూడికతీత పనులు పూర్తి చేయాల్సి ఉంది. అయితే ప్రధాన నాలాల్లో పూడిక తీస్తున్న అధికారులు అంతర్గత నాలాలు, యూజీడీ లైన్లను శుభ్రం చేయకుండా వదిలేస్తున్నారు. దీంతో ప్రతి ఏటా వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అసంపూర్తిగా పూడికతీత పనులు..

శేరిలింగంపల్లిలో ఇటీవల నాలా పూడికతీత పనులను ప్రారంభించిన అధికారులు వాటిని అసంపూర్తిగా వదిలేశారు. అందువల్లే ఇటీవల కురిసిన భారీ వర్షంతో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయని స్థానికులు అంటున్నారు. నల్లగండ్ల నాలాను లింగంపల్లి రైల్వే లైన్ నుంచి కింది భాగంలో పూడిక తీత పనులు అసంపూర్తిగా వదిలేయడంతో ఇటీవల కురిసిన వర్షంతో నల్లగండ్ల రైల్‌విహార్ కాలనీ పూర్తిగా జలమయమైంది. వరద నీరు ఇళ్లలోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. హుడా ట్రేడ్ సెంటర్‌లోని పలు అపార్ట్‌మెంట్ల సెల్లార్లు వరద నీటితో మునిగిపోయాయి. ఇందుకు ప్రధాన కారణం ఎంఐజీ నుంచి రైల్వేస్టేషన్ రోడ్డుపై ఉన్న బ్రిడ్జి వద్ద పూడిక తీయకపోవడమేనని కొందరు అంటున్నారు. ఇటీవలి కాలంలో నల్లగండ్ల పెద్దచెరువు నుంచి భెల్ చౌరస్తా వరకు జరుగుతున్న నాలా విస్తరణ పనుల్లో భాగంగా మరోసారి పూడిక తీసిన అధికారులు ఈ బ్రిడ్జి వద్ద పూర్తిగా పూడిక తీయలేదని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. లింగంపల్లి, రైల్‌విహార్ కాలనీల ముంపు సమస్యకు ప్రధాన కారణమవుతున్న ఈ ప్రాంతంలో పూడికతీత పనులు పూర్తిస్థాయిలో చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పూడిక తీత పనులు పూర్తి చేసిన నల్లగండ్ల నాలా



ఎంఐజీ, లింగంపల్లి రైల్వేస్టేషన్ రోడ్డుపై ఉన్న బ్రిడ్జి వద్ద పేరుకుపోయిన చెత్త

కొత్త వంతెన నిర్మించాలి

ప్రతి ఏటా వర్షాకాలంలో ముంపు సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నాం. దీనికి లింగంపల్లి, ఎంఐజీ కాలనీల మధ్య ఉన్న పాత బ్రిడ్జిని తొలగించి కొత్త వంతెన నిర్మిస్తే ముంపు సమస్య ఉండదు. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటే బాగుటుంది. నామమాత్రపు పనులతో ఎలాంటి ప్రయోజనం ఉండదు.

\- కుమార్‌యాదవ్, రైల్ విహార్ కాలనీ,

సమస్య పరిష్కరిస్తాం

నల్లగండ్ల పెద్ద చెరువు నుంచి భెల్ చౌరస్తా వరకు జరుగుతున్న నాలా విస్తరణ పనుల్లో భాగంగా ఎంఐజీ, లింగంపల్లి రోడ్డుపై ఉన్న బ్రిడ్జిని తొలగించి దాని స్థానంలో కొత్త బ్రిడ్జిని నిర్మిస్తాం. అప్పుడు పైనుంచి వచ్చే వరద నీరు సాఫీగా వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. దీంతో ఈ ప్రాంతంలో ఎలాంటి ముంపు సమస్యలు ఉండవు.

\- ఆనంద్, డీఈ, శేరిలింగంపల్లి సర్కిల్



హనుమాన్ ఆలయంలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏసీపీ నరేష్‌రెడ్డి

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

పేట్‌బషీరాబాద్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ నివాసం, వ్యాపార వాణిజ్య సముదాయాల్లో కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి కోరారు. డివిజన్‌లోని రంగారెడ్డి నగర్‌లోని హనుమాన్ ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను ఆయన బాలానగర్ సీఐ నర్సింహరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరాలను కచ్చితత్వంతో నిర్ధారించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలు నేరాలు నియంత్రణలో పోలీసులకు సహకారం అందించాలన్నారు. బోనాల పండుగతో పాటు వినాయక చవితి, నవరాత్రి పండుగలను ఘనంగా నిర్వహించుకునే విషయంలో పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సరళ, ఆలయ కమిటీ చైర్మన్ బాలరాజు, అధ్యక్షుడు మామిడాల రవీందర్‌రెడ్డి, కార్యనిర్వాహకుడు ఉమేందర్, సంతోష్‌కుమార్, ఎం.శ్రీనివాస్, వేణు, దేవేందర్, శ్రీశైలం, సందీప్, రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భూకబ్జాలు, దౌర్జన్యాలకు పాల్పడితే పీడీ యాక్ట్

జీడిమెట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): భూకబ్జాలు, దౌర్జన్యాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే రౌడీషీటర్లపై పీడీయాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామని బాలానగర్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి హెచ్చరించారు. జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీట్ నమోదై ఉన్న 15 మందిని గురువారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి జాగ్రత్తగా ఉండాలని మందలించారు. గాజులరామారం, దేవేందర్‌నగర్, కైసర్‌నగర్ ప్రాంతాల్లో భూకబ్జాలకు పాల్పడుతున్న నర్సింహ, అతని సోదరుడు శ్రీనివాస్‌తో పాటు మురళి, అబిద్‌లను పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. నర్సింహ, శ్రీనివాస్‌లు స్థానికంగా భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వీరిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.